లారీ ఢీకొని ఇద్దరి మృతి

కంటోన్మెంట్, మార్చి 25: వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒక మహిళతో పాటు, ఒక వాహనదారుడు మృతి చెందాడు. ఈ ప్రమాదం బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోయిన్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. గుండ్ల పోచంపల్లి కె.వి.రెడ్డినగర్ కాలనీకి చెందిన ఆకాశ్ చవారియా వివాహం గతేడాది ముషీరాబాద్‌కు చెందిన నందినితో జరిగింది. సోమవారం హోలీ పండుగను పురస్కరించుకొని గుండ్ల పోచంపల్లి నుంచి ముషీరాబాద్‌కు రాత్రి ఆదివారం 11 గంటల సమయంలో వెళ్తుండగా.. సుచిత్ర డైరీ ఫారం వద్దకు రాగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఆకాశ్ చవారియా, నందిని ప్రయాణిస్తున్న బుల్లెట్‌ను ఢీకొట్టడంతో అదుపుతప్పి కింద పడిపోయారు. కింద పడిన నందినిపై నుంచి లారీ ముందు టైరు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. అదే లారీ ముందు వెళ్తున్న ఒక పల్సర్, యాక్టివాను కూడా ఢీకొట్టింది. యాక్టివాపై ప్రయాణిస్తున్న ఆకాశ్ రాజు, పల్సర్ పై ప్రయాణిస్తున్న దుర్గా ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన నందినిని, ఆమె భర్త ఆకాశ్ చవారియాను సుచిత్రలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న బోయిన్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పల్సర్‌పై ప్రయాణిస్తున్న ఆకాశ్ రాజును సైతం బాలానగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అతడు కూడా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పల్సర్‌పై ప్రయాణిస్తున్న దుర్గాప్రసాద్‌కు గాయాలైనట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన చోట ఫ్లై ఓవర్ పనులు సాగుతుండటంతో భారీగా వాహనాలు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడని తెలిపారు. నందిని భర్త ఆకాశ్ చవారియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

బండ్లగూడ, మార్చి 25: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్ సిక్‌చౌనీకి చెందిన హ్యాపీ సింగ్(18) శ్మశాన వాటికలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆధారం చూపితే.. నగదు వెనక్కి

ఎన్నికల వేళ తనిఖీలు ముమ్మరం

ఇప్పటి వరకు రూ.2.24 కోట్ల నగదు పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 25 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల వేళ ఎన్నికల యంత్రాంగం నిఘాను మరింత పెంచింది. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 50 వేల నగదుకు మించి తీసుకువెళితే పట్టుకొని సీజ్ చేస్తున్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించిన ఆధారాలను చూపితే తిరిగి అప్పగించే దిశగా జిల్లా గ్రీవెన్స్ కమిటీ చర్యలు తీసుకుంటున్నది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుంచి ఇప్పటి వరకు రూ.2.24 కోట్ల నగదు, రూ.32.91 లక్షల ఇతర వస్తువులు, 1045 లీటర్ల మద్యం, 61 మందిపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి సోమవారం వరకు జిల్లాలో వివిధ ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా.. రూ.4.60 లక్షల నగదును పట్టుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. వీటితో పాటు రూ.3.06 లక్షల విలువ గల వివిధ రకాల వస్తువులను కూడా సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.3.45 లక్షల నగదు పట్టుకొని సీజ్ చేశామన్నారు. పోలీసుల ద్వారా రూ.1.15 లక్షల నగదు సీజ్ చేసినట్లు చెప్పారు. నగదు, ఇతర వస్తువుల రవాణాపై 22 ఫిర్యాదులు రాగా, వాటిని పరిశీలించి, పరిష్కరించినట్టు తెలిపారు. 20 ఎఫ్ఐఆర్‌లు, 360.90 లీటర్ల అక్రమ మద్యంను పట్టుకున్నామని, 20 మందిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

దరఖాస్తు చేసి ఆధారం చూపితే..

పార్లమెంట్ ఎన్నికల వేళ.. ప్రతి అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఆస్కారం ఉన్న ఏ విషయాన్ని కూడా విస్మరించడం లేదు. వ్యాపారం, వివిధ వస్తువుల కొనుగోళ్లు, బ్యాంకుల్లో నగదు జమ, ఇతర శుభకార్యాలు, అత్యవసర పనుల నిమిత్తం నగదు తీసుకువెళ్తూ అధికారులకు చిక్కుతున్నారు. ఇలా తనిఖీల్లో పట్టుబడిన నగదు వివరాలను సంబంధిత అధికారులు గ్రీవెన్స్ కమిటీకి చేరవేస్తున్నారు. సదరు సొమ్ము తిరిగి ఇవ్వాలని బాధితులు గ్రీవెన్స్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలి. నగదును అవసరాల నిమిత్తం తీసుకువెళ్తున్నట్లు నిర్ధారణకు వచ్చిన తర్వాతే.. తిరిగి ఆ నగదును ఇచ్చేందుకు రిలీజింగ్ ఆర్డర్ (ఆర్‌వో) ఇస్తున్నారు. జాప్యం లేకుండా సరైన పత్రాలు ఉంటే ఆర్‌ఓ ఇస్తున్నారు. సదరు ఆర్‌ఓను గ్రీవెన్స్ కమిటీ, ఠాణా ఎస్‌హెచ్‌ఓ, రిటర్నింగ్ అధికారి సంబంధిత బాధితుడికి అందజేస్తున్నారు.

సైబరాబాద్‌లో బెల్టు షాపులపై ఎస్‌ఓటీ దాడులు

రూ.6.98లక్షల విలువైన మద్యం సీజ్

సిటీబ్యూరో, మార్చి 25 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పరిధిలో మరో 29 బెల్టు షాపులపై ఎస్ ఓటీ బృందాలు దాడులు జరిపాయి. ఈ దాడుల్లో రూ.6,98,500విలువజేసే మద్యంను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అక్రమ డబ్బు, అక్రమ మద్యం రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. దీనికి తోడు హోలీ పండుగ నేపథ్యంలో ఈ నెల 25 నుంచి 26వ తేదీ ఉదయం 6 గంటల వరకు మూడు కమిషనరేట్ల పరిధిలో మద్యం అమ్మకాలను నిలిపి వేశారు. దీనిని ఆసరాగా చేసుకుని కొన్ని మాఫియా గ్యాంగులు అక్రమంగా మద్యం నిలువ చేసుకుని.. బెల్టు షాపుల ద్వారా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై ప్రత్యేక నిఘా పెట్టిన ఎస్ఓటీ పోలీసులు.. గత వారం రోజులుగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే 50కి పైగా బెల్టు షాపులు బయటపడగా.. తాజాగా, మరో 29 బెల్టు షాపులను ఎస్ఓటీ పోలీసులు గుర్తించి దాడులు జరిపారు. కమిషనరేట్‌లోని 21 ఠాణాల పరిధిలో 29 బెల్టు షాపులను గుర్తించి, వాటిల్లో రూ.6,98,500 విలువజేసే 635 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అత్యధికంగా బాలానగర్ ఠాణా పరిధిలోనే 11 బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆబ్కారీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కమిషనరేట్ పరిధిలో బెల్టుషాపులు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని, దీని వల్ల శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడే పరిస్థితులు ఎదురవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. గడిచిన నాలుగైదు రోజుల్లోనే రంగారెడ్డి జిల్లా, సైబరాబాద్ పరిధిలో దాదాపు 100 వరకు బెల్టు షాపులను గుర్తించి, అక్రమ మద్యంను సీజ్ చేసినట్లు ఎస్ఓటీ అధికారులు తెలిపారు.

మత్తు ముఠా గుట్టు రట్టు

రూ.15లక్షల విలువజేసే కిలో అల్ప్రాజోలం సహా కారు స్వాధీనం

సిటీబ్యూరో, మార్చి 25 (నమస్తే తెలంగాణ): కల్లులో నిషా కోసం అల్ప్రాజోలం సరఫరా చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మత్తు ముఠా గుట్టును సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు రట్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.15 లక్షల విలువైన అల్ప్రాజోలంతో పాటు రూ.12లక్షల విలువైన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన అనిల్ గౌడ్(32), నాగర్‌కర్నూల్‌కు చెందిన శరత్‌బాబు (30), మహబూబ్‌నగర్‌కు చెందిన సుధాకర్(42) ఏడాది కిందట ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠా సభ్యులు నాగర్‌కర్నూల్‌కు చెందిన నర్సింహులు వద్ద నుంచి అల్ప్రాజోలంను కొనుగోలు చేసి, ఉమ్మడి మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాల్లోని కల్లు కాంపౌండ్‌లకు సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు కారులో అల్ప్రాజోలంను నగరానికి తరలిస్తుండగా.. కొత్తూరు ఠాణా పరిధిలో అనిల్‌గౌడ్, శరత్‌బాబు, సుధాకర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.15 లక్షల విలువైన కిలో అల్ప్రాజోలంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. అల్ప్రాజోలం సరఫరా చేస్తున్న నర్సింహ పరారీలో ఉండగా.. అతడిని పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE



★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TOURS & TRAVELS

★ 29/03 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య 12 రో॥; ★03/05 - గోరఖ్‌పూర్, కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక, మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★ G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★ హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★ GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

PLOT FOR SALE

★ మామిడి, జామ తోటల వెంచర్ అతి తక్కువ ధరలో... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 1 లక్షకే 1 గుంట భూమి. NIMZ ప్రాజెక్టు అతి దగ్గరలో... Cont: 8500664291-ఉష్శ్రీ. NT-328105

★ 5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★ విజయవాడ హైవే @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9666607146. NT-5745

★ వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

LAND REQUIRED

★ వ్యవసాయ భూమి కౌలుకి 5 to 6 సం॥లకి కావలెను. బొమ్మల రామారం చుట్టుప్రక్కల 10 కి.మీ. 7731856840. NT-311874

యాదాద్రి To భద్రాచలం హైవే

★ వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

PLOT FOR BUY/SALE

★ పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE

★ Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★ Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadi guda. 9848011755 / 9912211755. NT-319480

★ Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

FLAT FOR SALE

★ Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs, Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

WANTED

jobs Apply Now!

★ We Need Well Experience Senior Taekwondo Master in Vasavi's Indraprasta Apartments, Czech Colony, Erragadda. Ph: 9494285513. NT-PB

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★ Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★ I, G ANANDA PARTHASARADHI, R/o. 17-2/13, LNR Colony, Dammaiguda, Hyderabad, have Changed My Minor Daughter's Name from GORENTLA ASRITHA to GORENTLA AAKRUTHI for all future purposes. NT-10119

LOST

★ I, THAKUR KEZIA VIDYA KUMARI, W/o. K Ravinder Reddy, R/o. Plot No. 33, LIC Colony, West Marredpally, Secunderabad. My Original Passport has been Lost, Passport bearing No. U391582, while house shifting. If found, please Contact: 9392782363. NT-328109

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' స్టేట్ సర్క్యులేషన్ కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, నిజాంబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

బెల్టుషాపులపై మీర్‌పేట పోలీసుల దాడులు

312 మద్యం బాటిల్స్ స్వాధీనం

బడంగ్‌పేట, మార్చి 25: గుట్టుచప్పుడు కాకుండా కిరాణా షాపుల్లో మద్యం విక్రస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మీర్‌పేట పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం.. రెండు కిరాణా షాపుల్లో నిర్వహిస్తున్న బెల్టు షాపులపై పోలీసులు ఏకకాలంలో దాడులు చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 312 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా మద్యం దుకాణాలు మూసి ఉన్నాయి. దీంతో జిల్లెలగూడలోని సందూటి సురేందర్‌కు సంబంధించిన కిరాణా షాపులో 76 మద్యం బాటిళ్లను గుర్తించారు. నందనవనం కాలనీలోని భారతి ప్రీతి కిరాణం షాపులో 236 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో..

బంజారాహిల్స్, మార్చి 25: అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కమలాపురి కాలనీలోని సత్యసాయి నిగమాగమం నుంచి ఎల్ఐసీ కాలనీకి వెళ్లే రోడ్డులో ఫుట్‌పాత్‌పై సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని ఓ వ్యక్తి (60) మృతదేహం గుర్తించిన స్థానికులు.. జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారమిచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మద్యం మత్తులో కిందపడిపోయి చనిపోయాడా..? లేక అనారోగ్యంతో చనిపోయాడా.? అనే విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

అసహజ శృంగారానికి ..

వ్యక్తిపై హత్యాయత్నం

ఘట్‌కేసర్, మార్చి 25 : అసహజ శృంగారానికి ఒప్పుకోవాలని వేధిస్తున్న వ్యక్తిపై మరో వ్యక్తి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ నివాసి భీమానాయక్ వారం రోజుల కిందట కూలీ పనులు చేసుకునే మితేశ్‌కుమార్ (25)ను ఘట్‌కేసర్ బస్టాపు వద్ద కలిశాడు. తన వద్ద పనులు ఉన్నాయి.. పనికి రావాలంటూ మితేశ్‌కుమార్ ఫోన్‌నంబర్ తీసుకున్నాడు. ఆ తర్వాత ప్రతి రోజూ భీమానాయక్ ఫోన్ చేస్తూ.. అసహజ శృంగారానికి రావాలంటూ వేధించసాగాడు. అతడి వేధింపులు భరించలేక.. ఎలాగైనా భీమానాయక్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్న మితేశ్ కుమార్.. ఈ నెల 24న ఫోన్‌చేసి, కొండాపూర్ రావాలని సూచించాడు. అక్కడ ఇద్దరు కలిసి మద్యం తాగారు. ప్రథకం ప్రకారం.. మితేశ్‌కుమార్ తన వెంట తెచ్చుకున్న కత్తితో భీమానాయక్‌ను కడుపులో పొడిచాడు. అతడు తప్పించుకొని రోడ్డు పైకి రాగా, సమాచారం అందుకున్న పోలీసులు అంబులెన్స్‌లో ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నిందితుడు మితేశ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

రూ.15 లక్షలు లూటీ చేసిన సైబర్ చీటర్స్

సిటీబ్యూరో, మార్చి 25 (నమస్తే తెలంగాణ): ముంబైలోని అందేరీ పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నాం.. మీ పేరుతో వచ్చిన ఫెడెక్స్ కొరియర్‌లో 140 గ్రాముల ఎండీఎంఏ, ఒక ల్యాప్ టాప్, ఐదు గడువు తీరిన పాస్‌పోర్టులు, ఐసీఐసీఐ డెబిట్ కార్డులు, బ్యాంకు డాక్యుమెంట్లు, 5 కిలోల బట్టలు ఉన్నాయి.. ఇందులో నిషేధిత డ్రగ్స్ ఉండటంతో మీపై కేసు నమోదు చేశాం.. మీరు వెంటనే ముంబై రావాలి.. అంటూ 30 ఏండ్ల బాధిత మహిళకు సూచించారు. లేదంటే మీ కేసును నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ముంబైకి బదిలీ చేస్తామంటూ బెదిరించారు. మీరు రాలేకపోతే వాళ్లు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.. స్కైప్‌లో వివరాలిస్తే సరిపోతుందంటూ మాట్లాడారు. బాధితురాలికి స్కైప్ కాల్ వచ్చింది.. అందులో ఒక వ్యక్తి తాను ఇన్‌స్పెక్టర్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో.. అంటూ మాట్లాడారు. విచారణలో భాగంగా మీ బ్యాంకు ఖాతాలను పరిశీలించాల్సి ఉందన్నాడు. అందుకు ఆర్‌బీఐ ఫైనాన్షియల్ విభాగం నుంచి లెటర్ తీసుకున్నాం.. అది మీకు కూడా పంపిస్తున్నామంటూ చెప్పాడు. మీ బ్యాంకు ఖాతా వివారాలు ఇవ్వండి.. తనిఖీ చేయాలి.. అని చెప్పాడు. మీ ఖాతాలో ఉన్న 90 శాతం నగదును క్లైమ్ డిటెక్షన్ విభాగానికి బదిలీ చేసి, విచారణ అనంతరం మీరు ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుంటే ఆ డబ్బును తిరిగి మీ ఖాతాలోకి బదిలీ చేస్తామంటూ నమ్మించారు. లోన్ అకౌంట్లను కూడా క్లోజ్ చేయాలంటూ సూచించి.. అందుకు సంబంధించిన డబ్బును కూడా అప్పటికప్పుడు వసూలు చేశారు. ఖాతాలో నుంచి రూ. 15,37,601 బదిలీ చేసుకున్నారు. ఆ తరువాత స్కైప్ ఆఫ్ చేశారు. మోసపోయినట్టు గుర్తించిన బాధితురాలు వెంటనే సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అప్పు విషయంలో గొడవ.. భార్యపై దాడి

జవహర్‌నగర్, మార్చి 25: భార్య అప్పులు చేయడంతో కోపోద్రిక్తుడైన భర్త ఆమెపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం.. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని సంతోష్‌నగర్ నివాసి పెద్దబ్బాయి, ఇందిరా దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు. పెద్దబ్బాయి లారీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఇందిరా చికెన్ సెంటర్‌ను నడిపిస్తున్నది. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో చాలా కాలం దూరంగా ఉన్నారు. గత మూడు నెలలుగానే కలిసి ఉంటున్నారు. ఇదిలా ఉండగా.. ఇందిరా పలువురి వద్ద దాదాపు నాలుగు లక్షల వరకు అప్పులు చేసింది. అప్పులిచ్చిన వారు ప్రతిరోజు ఇంటికి వచ్చి డబ్బుల కోసం నిలదీస్తున్నారు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఇటీవల చాలాసార్లు భార్యను మందలించాడు. పెద్దబ్బాయి సోమవారం ఉదయం చికెన్ సెంటర్ వద్దకు వెళ్లగా.. అక్కడ కూడా డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. కోపంతో ఊగిపోయిన పెద్దబ్బాయి కత్తితో భార్యపై దాడి చేశాడు. స్థానికులు గమనించి, అడ్డుకొని పోలీసులకు సమాచారమిచ్చారు. బాధితురాలిని 108 అంబులెన్స్‌లో గాంధీ దవాఖానకు తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నదని వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, పెద్దబ్బాయిని అదుపులోకి తీసుకున్నారు.

హెచ్‌సీయూను సందర్శించిన సీఐఐఎల్ బృందం

కొండాపూర్, మార్చి 25: మైసూర్‌లోని భారతీయ భాషా సంస్థలో శిక్షణ పొందుతున్న పరిశోధక అధ్యాపకుల బృందం సోమవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ విశ్వవిద్యాలయ తెల